# National Unity Day

USHA RAMA COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY conducted NATIONAL UNITY DAY. In this day we conducted Quiz, essay writing, Pledge and conduct Rally from college to Pottipadu village.









# ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు







**ఉంగుటూరు, ఉదయతార :** ఉంగుటూరు మండలం, తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టిపాడు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఐక్యతను పెంపొందించడానికి ప్రతి వ్యక్తి సమగ్రతను మరియు సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వ్యాసరచన, వ్యక్తిత్వం వంటి కార్యక్రమాలను జరిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి వి కె ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ భారత స్వతంత్ర పోరాటంలో వీరోచిత పోరాటం చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్పతనాన్ని గుర్తు చేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల నుంచి ర్యాలీలో పాల్గొని, ఎక్తా దివాస్ సందర్భంగా ఐక్యత ప్రతిజ్ఞ చేస్తూ పొట్టిపాడు గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా వి శ్రీహరిబాబు, విద్యార్థులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.




# 'ఉషారామా'లో ఘనంగా ఐక్యత దినోత్సవం

జన ప్రతిధ్వని / గన్నవరం

ఉంగుటూరు మండలం తేలప్రోలు ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఐక్యత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పొట్టిపాడు గ్రామంలో మంగళవారం ఉదయం ఐక్యత ర్యాలీ నిర్వహించారు. పెంపొందించడానికి ప్రతి వ్యక్తి సమగ్రతను సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ జి వి కే ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో వీరోచితంగా పోరాటం చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్పతనాన్ని గుర్తు చేసుకున్నా రు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల నుండి పొట్టిపాడు గ్రామం వరకు ర్యాలీగా తరలి వెళ్లారు . విద్యార్థులు కళాశాల వద్ద ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి శ్రీ హరి బాబు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.